రాతికట్టు కాలువ కొట్టుకుపోయింది... బ్రిడ్జి నిర్మించండి

విశాలాంధ్ర-జీకే వీధి: మండలంలోని రింతాడ పంచాయతీ సచివాలయం టు పరిధిలోని కుమ్మర వీధి గ్రామంలో సుమారు 30 గడపలు గిరిజనుల నివసిస్తున్నాం తమకు కల్వర్టు సదుపాయం కల్పించాలని గ్రామస్తులు కోరారు. మాకు ఎన్నో ఏళ్ల నుండి మా గ్రామానికి మేము రాతికట్టుతో నిర్మించుకున్న కాలువలోనే ప్రయాణం చేస్తున్నాము, పలుమార్లు అధికారులకు విన్నవించుకున్న కల్వర్టు నిర్మించలేదు ఇప్పుడు కురుస్తున్నా భారీ వర్షాలకు ఉన్న రాతికట్టు కాలువ కొట్టుకుపోగా రాకపోకలకు, నిత్యవసర సరుకులు తెచ్చుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామనీ గ్రామస్తుల ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి మా గ్రామానికి కల్వర్టు నిర్మించలని కుమ్మర వీధి గ్రామస్తులు. వేడుకున్నారు.

20

గిరిజన స్వాతంత్ర సమరయోధుల మ్యూజియం నిర్మాణ పనులు వేగవంతం చేయండి

- బెన్నవరం వంతెన నిర్మాణానికి రూ. 2 కోట్లు మంజూరు
- కలెక్టర్ దినేష్‌కుమార్

విశాలాంధ్ర-చింతపల్లి : గిరిజన స్వాతంత్ర సమరయోధుల మ్యూజియం నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని అల్లూరి జిల్లా కలెక్టర్ ఏ. ఎస్. దినేష్ కుమార్ అన్నారు. మండలంలోని ఆంధ్ర కశ్మీర్ లంబసింగి, తాజంగి గ్రామాల మధ్య రూ. 35 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియం పనులను బుధవారం ఆయన పరిశీలించారు. మ్యూజియం నిర్మాణ విధానాన్ని అధికారులు పవర్ పాయింట్ ద్వారా జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి 15 రోజులకొకసారి పనులు ఏ మేరకు పూర్తి చేస్తారో ప్రణాళిక రూపొందించుకొని ఆ విధంగా పనులలో పురోగతి సాధించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనులు పూర్తి చేయాలని సూచించారు. మ్యూజియం నిర్మాణంలో పటిష్టమైన నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. అంతకుముందు బెన్నవరం వంతెనను పరిశీలించారు. వంతెన నిర్మాణానికి ఏ ఐ ఐ బి గ్రాంట్ కింద రూ. రెండు కోట్లు మంజూరు అయిందని చెప్పారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా వంతెన నిర్మాణం చేపడుతున్నామన్నారు. త్వరితగతిన నిర్మాణం పనులు చేపట్టి వేగంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్, గిరిజన సంక్షేమ శాఖ ఈ ఈ డి వి ఆర్ ఎం రాజు, డి ఈ టీ. చాణక్యరావు, ఏ ఈ యాద కిషోర్, పంచాయతీరాజ్ శాఖ ఏఈ బాలకిషోర్. చింతపల్లి తహసిల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో వీర సాయిబాబు, ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు పాల్గొన్నారు.

మండలంలో 31 గ్రామాల్లో 7510 మంది నిరాశ్రయులు

- 21 రిహాబిటేషన్ సెంటర్లలో 5000 మంది పునరావాసం
- తహసిల్దార్ నజీముల్లాషా

విశాలాంధ్ర-చింతూరు : మండలంలోని వరద ముంపుకు 31 గ్రామాలు గురయ్యాయని, 31 గ్రామాల్లో 7510 నిరాశ్రయులయ్యారని తాసిల్దార్ నజీముల్లాషా పేర్కొన్నారు. చింతూరు మండలం లోని ఎజీ కోడేరు, వులుమూర్, మల్లెతోట, పెద్ద సీతనపల్లి, చిన్న సీతనపల్లి, కొండపల్లి కల్లేరు, కుయ్యుర్, తాపర్‌పేట, చట్టి, చదలవాడ, కుమ్మూర్, చిదుమూర్ తదితర గ్రామాల్లో 7510 కుటుంబాలు నిరాశ్రయు లయ్యారని తెలిపారు. ఈ కుటుంబాల వారికి ఉచిత బియ్యం 25 కేజీలు, కందిపప్పు, పామాయిల్, కూరగాయలు, ఆలుగడ్డలు కిలో చొప్పున పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే మల్లె తోట, ఏజీ కోడేరు, ఉలుమూర్ గ్రామాల్లో 2160 కిరోసిన్, 2500 కొవ్వొత్తులు, 200 కార్ పాలెం పట్టాలు, 2000 టార్చ్ లైట్ లు పంపిణీ చేశామన్నారు, సున్నం వారి గుంపు, మల్లెతోట, వులుమూరు గ్రామాల్లో సోలార్ లైట్లు గ్రామానికి ఒకటి చొప్పున అమర్చడం జరిగిందన్నారు. ఇరవై ఒక్క రిహాబిటేషన్ సెంటర్లలో 5000 మందికి పునరావాసం కల్పించినట్లు తెలిపారు. జలదిగ్బంధంలో ఉన్న కల్లేరు, పెద్ద సీతనపల్లి, ముకునూరు, తులసిపాక పంచాయతీలోని గ్రామాల్లో వరద తీసిన తర్వాత ఉచిత రేషన్ పంపిణీ చేస్తామని తెలిపారు. వరద సమయంలో 11 నాటు పడవలు, రెండు లాంచీలను ఉపయోగించడం జరిగిందన్నారు. ప్రతి గ్రామానికి తార్పాలెం పట్టాలు, కూరగాయలు, నిత్యవసర వస్తువులను ట్రాక్టర్ల ద్వారా, నాటు పడవల ద్వారా వెళ్లి పంపిణీ చేశామన్నారు. ముంపు గ్రామాల్లో స్తంభాలు కొన్ని మునగటంతో విద్యుత్ సరఫరా కి అంతరాయం ఏర్పడిందని తెలిపారు. ముంపులేని గ్రామాలు అన్నిట్లోనూ విద్యుత్ సరఫరాకిక్ అంతరాయం లేకుండా యంగులర్స్ వేసి విద్యుత్ ఇవ్వడం జరిగిందన్నారు. వరద తీసిన రహదారిలపై బురదను నీటితో ఫ్లెషింగ్ చేయించుతున్నామని తెలిపారు. రెండు, మూడు రోజుల్లో ప్రభుత్వం ప్రకటించిన 3వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని తెలిపారు.

ప్రభుత్వ ప్రత్యేక ఆర్థిక సాయం

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా ఫ్లడ్ నోడల్ ఆఫీసర్ సబ్ కలెక్టర్ రంప వారి ఆదేశాలమేరకు బుధవారం మండలంలోని పెదమట్టపల్లి (915) చిన్నమట్టపల్లి(1216) ములకనపల్లి(655) కుందులూరు (503) పంచాయతీలు పరిధిలోని గ్రామాలలో కార్డుదారులు కార్డులు లేని శబరి- గోదావరి వరద బాధిత 3,289 కుటుంబాల వారికి "ప్రభుత్వ ప్రత్యేక ఆర్థిక సహాయం" సొమ్ము ఒక్కో కుటుంబానికి రూ.3000/- చొప్పున 1,00,00,000/- (కోటి రూపాయలను) అధికారులు, ప్రజా ప్రతినిధుల, ఫ్లడ్ కమిటీల సమక్షంలో పంపిణీ చేయుట జరిగినదని తహసిల్దార్ మౌలానా పాజిల్ అన్నారు. ఫ్లడ్ ఫ్రీ రైస్ ఒక్కో కుటుంబానికి 25 కేజీల చొప్పున వడ్డిగూడెం, విఆర్ పురం, ధర్మతాళ్లగూడెంలలో 1939 కుటుంబాల వారికి రైస్ పంపిణీ జరుగుచున్నదనీ, మండలంలోని మిగిలిన గ్రామాలకు రేపు ఫ్లడ్ ఫ్రీ రైస్ పంపిణీ ప్రారంభింపబడునని పామాయిల్ కందిపప్పు కూరగాయలు రావలసి ఉన్నదనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా గిరిజన వివాహిత మృతి

విశాలాంధ్ర-డుంబ్రిగుడ : మండలంలోని పోతంగి పంచాయతీ బల్లుగూడ గ్రామానికి చెందిన గిరిజన వివాహిత బంగురు దేవి (27) అనుమానస్పదంగా మృతి మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. బల్లు గూడ గ్రామ సమీపంలో గల పొదల్లో పడి ఉండడం గమనించిన స్థానికులు ఫీడర్ అంబులెన్స్ ని సమాచారం అందించడంతో ఫీడర్ అంబులెన్స్ హుటాహుటిన వెళ్లి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తరలించడంతో వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహిస్తుండగా మృతి చెందినట్లు వైద్యుడు రాంబాబు నిర్ధారించారు. ఈ మృతి సంఘటనపై స్థానిక ఎస్సై సంతోష్ కుమార్ దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మృతదేయాన్ని పోస్టుమార్టం నిమిత్తం అరకులో ఏరియా తరలించినట్లు వారు తెలిపారు.

21

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జాతీయస్థాయి ఎన్‌యుఏఎస్ గుర్తింపు

విశాలాంధ్ర-గంగవరం : స్థానిక గిరిజన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి (పిహెచ్‌సి) నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్ జాతీయ స్థాయి గుర్తింపు లభించినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి తెలిపారు. (ఎన్‌క్యూఏఎస్) ఈనెల 19.20 తేదీలలో2024, 20.07.2024 నా జరిగిన నేషనల్ క్వాలిటీ అస్సూరెన్సు స్టాండర్డ్స్-జాతీయ స్థాయి బృందం ఆరోగ్య కేంద్రంలోని ఓపిరిజిస్ట్రేషన్, ఐపి రూమ్స్, ఇంజక్షన్స్, డ్రెస్సింగ్ రూమ్, ల్యాబ్ రూమ్, ల్యాబ్ టెస్టులు, ప్రసూతి గది పరిశీలించడం జరిగిందన్నారు. ప్రతిదీ నిబంధనలసల విషయంలో పీహెచ్సీ ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఎన్‌క్యూఏఎస్ టీంలో కర్ణాటక నుండి డాక్టర్ శ్రీరామ్, జెసి , కేరళ రాష్ట్రం నుండి డాక్టర్ అగస్టన్ జోసెఫ్, డాక్టర్ రాకేష్, డాక్టర్ లలిత పాల్గొనడం జరిగిందన్నారు. ఎన్‌క్యూఏఎస్ సర్టిఫికెట్ కోసం మా స్టాఫ్ అందరూ చాలా కృషి చేశారని డాక్టర్ భావన తెలిపారు. ఎన్‌క్యూఏఎస్ గుర్తింపు లభించడం పట్ల కలెక్టర్ దినేష్ కుమార్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ కట్టా సింహాచలం, డిఎంహెచ్ఓ, ఏటీఎం అండ్ హెచ్ ఓ అభినందనలు తెలపడం జరిగిందన్నారు. అభినందన కార్యక్రమంలో పిడత మామిడి వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

జోలాపుట్ రిజర్వాయర్ గెడ్డ ప్రాంతాన్ని సీపీఎం పరిశీలన

విశాలాంధ్ర-ముంచింగిపుట్టు : అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్ మండలం సుజనకోట పంచాయితి కుమ్మరిపుట్ పరిసరాల 15 గ్రామాలకు జోలాపుట్ రిజర్వాయర్ నీటిమట్టం పెరిగి భారీగా గడ్డ పొంగి గెడ్డ దాటలేని ప్రాంతాన్ని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లో సురేంద్ర బుధవారం మండలంలో పర్యటించారు. ఈసందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ సుజానకోట పంచాయితి కుమ్మరిపుట్ వంతెన లేనందున వర్షాకాలంలో జోలపుట్ రిజర్వాయర్ నిండి ఈ ప్రాంతం ముంపునకు గురౌతూ ఉంటుంది. ఆదివాసీ ప్రజలు నాటు పడవలలో ప్రయాణించి గత 15 ఏళ్లలో సుమారు 20 వరకు మరణించారు గతంలో వంతెన నిర్మాణానికి 10 కోట్లతో ప్రతిపాదనలు కూడ తయారుచేసిన వాస్తవరూపం దాల్చలేదు గతంలో వర్షాకాలంలో గడ్డ దాటేందుకు స్టీమర్ బోట్లు కూడ ఏర్పాటు చేసారు గత నాలుగు ఏళ్ల నుండి స్టీమర్ బోట్లు లేనందున నాటు పడవలో ప్రయాణించి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ప్రభుత్వం తక్షణమే ఈ వర్షాకాలంలో గడ్డ దాటేందుకు తాత్కాలిక స్టీమర్ బోట్లు ఏర్పాటు చెయ్యాలని 15 గ్రామాల ప్రజలు రవాణా జనజీవనం స్తంభించడంతో నిత్యావసర వస్తువులు, ఆరోగ్య సేవాలు, ఆగష్టు నెల పెన్షన్లు ఇంటింటికీ అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కె.త్రినాథ్ సీపీఎం మండల నాయకులు ఏం.ఏం.శ్రీను, ఎస్.గాసిరందొర కుమ్మరపుట్ గ్రామస్తులు పాల్గొన్నారు.

నెల్లిపూడి బ్రిడ్జి వద్ద నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-గంగవరం : గంగవరం మండలం నెల్లిపూడి గ్రామ శివారు గోకవరం మండలం కొత్తపల్లి వెళ్లే ఆర్ అండ్ బి రహదారిలో బిడ్జి వద్ద వర్షాలు పడడంతో నీటి ప్రభావం ఎక్కువ అవడంతో బ్రిడ్జిపై ప్రయాణించే వాహనదారులు నిబంధనలు పాటించ వలసిందిగా కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ ఆదేశాల ప్రకారం బిడ్జి వద్ద మండల రెవెన్యూ, పోలీస్ సిబ్బంది బందోబస్తు బందోబస్తు నిర్వహిస్తున్నారు. పోలీస్ హెడ్ కానిస్టేబుల్ ముంగి రాంబాబు, రెవిన్యూ డిపార్ట్మెంట్ విఆర్ఐడి అబ్బులు కుంజం వెంకన్నదొర పాల్గొన్నారు.

గిరిజన శాఖ మంత్రిని కలిసిన అఖిల భారత గిరిజన ఉద్యోగ సంఘ నాయకులు

విశాలాంధ్ర-జీకే వీధి: అఖిలభారత గిరిజన ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమ, గిరిజన శాఖ మాత్యులు గుమ్మడి సంధ్యారాణిని విజయవాడ సెక్రెటరీ తన సాంబార్ నందు మర్యాదపూర్వకంగా కలిసి ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవంనకు సెలవు దినం ప్రకటించాలని, జీవో నెంబర్ త్రీని, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, యదావిధిగా కొనసాగించేలా ఉద్యోగ నియామకల్లో గిరిజన అభ్యర్థులకు అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అన్ని విషయాలు ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చిస్తానని ఉద్యోగుల నాయకులు తెలిపిన అంశాలకు మంత్రి సంధ్యారాణి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత గిరిజన ఉద్యోగ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లోచల రామకృష్ణ గిరిజన ఉద్యోగుల సంఘం మాజీ మండల అధ్యక్షులు, సలహాదారులు ముర్ల వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్ శ్యాంప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: నేడు ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఒకటవ తేదీ ఉదయాన్నే పింఛన్లు పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఇంటింటికి పించన్లు పంపిణీ చేసేందుకుఈ మేరకు అధికారులు, సిబ్బందికి తగు సూచనలు జారీ చేశామన్నారు. జిల్లాలో 1,43,398 పింఛన్లు ఉన్నాయని, వీటికి రూ.59.58 కోట్లు పంపిణీ చేస్తామని ఆయన చెప్పారు. కదలలేక మంచానికే పరిమితమైన వారికి మొదటగా పంపిణీ చేయుటకు ఏర్పాట్లు చేశామన్నారు. గ్రామాల్లో దండోరా వేస్తున్నామని, సచివాలయం సిబ్బంది, వెలుగు ఏపీఎంలు, సీసీలు తదితరులను ఇందులో భాగస్వామ్యం చేస్తున్నా మని చెప్పారు. జిల్లా అధికారులను మండల ప్రత్యేక అధికారులుగా నియమించామని ఆయన చెప్పారు. మొదటి రోజునే శతశాతం పంపిణీకి చర్యలు చేపడుతున్నా మని ఆయన వివరించారు. ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లు పంపిణీ మొదటి రోజునే శత శాతం పంపిణీకి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బ్యాంకులు నుండి నగదు పొంది సిద్ధం చేయాలని, ఒకటవ తేదీ ఉదయాన్నే పింఛన్లు పంపిణీ ప్రారంభం కావాలని ఆయన ఆదేశించారు. గ్రామాల వారీగా సిబ్బంది మ్యాపింగ్ ఇప్పటికే పూర్తి కావడం జరిగిందని, ఎక్కడా ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం. పక్కా కార్యాచరణ ప్రణాళిక ఉండాలని, విజయ వంతంగా ఒకటవ తేదీన పంపిణీ పూర్తి చేసి జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లో డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వైసత్యం నాయుడు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్రరావు పాల్గొన్నారు.

పాచిపెంట : ఆగస్టు 1న అన్ని రకాల సామాజిక పెన్షన్ల పంపిణీకి, పూర్తి స్థాయిలో సిబ్బంది సిద్ధంగా ఉన్నారని, పాచిపెంట ఎంపీడీవో పి. లక్ష్మీకాంత్ తెలియ జేశారు. పాచిపెంట మండలం మొత్తం కలిపి 6860 మంది లబ్ధిదారులకు, ఆగస్టు 1న సచివాలయం సిబ్బంది నేరుగా గృహాలకు వెళ్లి, పెన్షన్లు అందజేయనున్నారని తెలిపారు ఒకటవ తారీఖున శతశాతం సామాజిక పింఛన్ల పంపిణీ చేస్తామని ఆయన అన్నారు.

వెంగళరాయసాగరం జలాశయం నుండి నీటిని విడుదల

ప్రతి ఎకరాకు నీటిని అందించడమే ప్రభుత్వ ధ్యేయం : మంత్రి సంధ్యారాణి

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో వెంగళరాయసాగరం జలాశయం నుండి పంటలకు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి బుధవారం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఎకరాకు నీటి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ ఉద్దేశ్యం అన్నారు. జిల్లాలో నీటి వనరులు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకుని లాభదాయక పంటలు దిశగా అడుగులు వేయాలని ఆమె పేర్కొన్నారు. ఖరీఫ్ పంటకు నీటిని అందించుటకు వివిధ జలాశయాల నుండి నీటిని విడుదల చేశామని ఆమె తెలిపారు. నీటి వనరులతో బంగారు భూములుగా చేయాలని తద్వారా అధిక దిగుబడులు సాధించి ఆదాయం వృద్ధి చెంది కుటుంబాల జీవన స్థితిగతులు మారతాయన్నారు. రైతులు తమ భూముల్లో ఏ పంట వేయాలి, ఎటువంటి విత్తనాలు వినియోగించాలి, ఏవిధమైన ఎరువులు వాడాలి అని స్పష్టమైన అవగాహన ఉండాలని ఆమె చెప్పారు. ప్రభుత్వం సకాలంలో విత్తనాలు, ఎరువులు అందిస్తుందని చెప్పారు. ఆధునిక వ్యవసాయ పరికరాలు అందుబాటులోకి తేవడం జరిగిందని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. జైకా నిధులతో ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. హెడ్ వర్క్స్ లో మట్టికట్ట, రక్షణ గోడ, జనరేటర్ రూమ్, గేట్ల మరమ్మతులు, ప్రధాన కాలువ తూములు మరమ్మతులు చేయడం జరిగిందని వివరించారు. కాలువల్లో 38.545 కి.మీ. లైనింగ్ పనులకు దాదాపు 9 కి.మీ. లైనింగ్ పనులు చేపట్టడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. దీని వలన అనవసర లీకులు లేకుండా వృధా నీటిని అరికట్టి చివర భూములకు నీరు సమృద్ధిగా అందించుటకు అవకాశం ఉంటుందని చెప్పారు. వెంగళరాయ సాగరం ప్రాజెక్ట్ పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 1.683 టి.యం.సిలు కాగా 24700 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు సరఫరా చేయడం జరుగుతోంది. జలాశయం క్రింద మక్కువ మండలంలో 14798 ఎకరాలు, బొబ్బిలి మండలంలో 6178 ఎకరాలు, సీతానగరం మండలంలో 3724 ఎకరాలు సాగు అవుతుంది. కుడి ప్రధాన కాలువ ద్వారా 306 క్యూసెక్కు నీటితో 16150 ఎకరాలకు, ఎడమ ప్రధాన కాలువ ద్వారా 193 క్యూసెక్కు నీటితో 8550 ఎకరాలకు నీరు సరఫరా అవుతుంది. ప్రస్తుతం జలాశయంలో 1.25 టి.యం.సిల నీరు ఉంది. నీరును ఆయకట్టుదారులు పొదుపుగా వాడుకోవడం వలన ఖరిఫ్ కు నీరు సమృద్ధిగా సరిపోతుంది. ఈ కార్యక్రమంలో బొబ్బిలి, పార్వతీపురం శాసన సభ్యులు వరుసగా ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబి నాయన), బోనెల విజయ చంద్ర, జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీరు వై రాజరాజేశ్వరి, గుళ్ల వేణుగోపాల్ నాయుడు డాక్టర్ మల్లేశ్వరరావు జి భూషణరావు పాల్గొన్నారు.

20 మంది తహశీల్దార్లకు పోస్టింగులు కేటాయిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు

విశాలాంధ్ర-పార్వతీపురం : పార్వతీపురం మన్యం జిల్లాలో 20మంది తహశీల్దార్లకు పోస్టింగులు కేటాయిస్తూ కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ ఉత్తర్వులు జారీచేశారు. సార్వత్రిక ఎన్నికలదృష్ట్యా ఎన్నికలకమిషన్ వివిధజిల్లాలకు వెళ్లిన తహశీల్దార్లు గతవారం జిల్లాకు తిరిగిరాగా వారికి బుదవారం ఉదయం పోస్టింగులు కేటాయిస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. పార్వతీపురం తహశీల్దారుగా జివి జనార్ధన్, సీతానగరం తహశీల్దారుగా పి. అప్పలరాజు, బలిజిపేట తహసీల్దారుగా ఆర్. ఉమామహేశ్వరరావు, భామిని తహశీల్దారుగా పి. సోమేశ్వరరావు, సీతంపేట తహసిల్దారుగా ఎం.అప్పారావు, పాచిపెంట తహసీల్దారుగా డి.రవి, కురుపాం తహసిల్దారుగా ఎం.రమణమ్మ, పాలకొండ తహసిల్దారుగా ఆర్. బాలమురళీకృష్ణ, గరుగుబిల్లి తహసీల్దారుగా ఎం. భుజంగరావు, కొమరాడ తహసిల్దారుగా జె.రాములమ్మ, గుమ్మలక్ష్మీపురం తహసీల్దార్ గా ఆర్. రమేష్ కుమార్ ,జియ్యమ్మవలస తహసీల్దారుగా డీవీ సీతారామయ్యలను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. పార్వతీపురం కలెక్టరేట్ పరిపాలన అధికారిగా ఎం.సావిత్రి, పార్వతీపురం ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారిగా ఎస్.నరసింహమూర్తి, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ ఈ, ఎఫ్, జి సెక్షన్ సూపరింటెండెంట్ గా జి శ్రీరామ్మూర్తి, కె ఆర్ ఆర్‌సి స్పెషల్ తహసీల్దారుగా ఎన్.భాస్కరరావు (పార్వతీపురం), కె.ఆర్.ఆర్.సి స్పెషల్ తహసిల్దారుగా వి. రామస్వామి (పాలకొండ), పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ డి, హెచ్ -సెక్షన్ సూపరింటెండెంట్ గా ఎన్ శివన్నారాయణ, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ సి-సెక్షన్ సూపరింటెండెంట్‌గా సి.హెచ్ రాధాక్రిష్ణలును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఆర్.టి.సి.లో అప్రెంటిస్‌షిప్‌కు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : ఏపీఎస్ఆర్టీసీలో అప్రెంటిషిప్ కొరకు ఆన్లైన్లో దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుందని డిపో మేనేజర్ ఈ ఎస్ కే దుర్గ తెలిపారు. ఇందుకోసం అర్హులైన అభ్యర్థులు 'అప్రెంటిషిప్ఇండియాగవర్నమెంట్.ఇన్' వెబ్‌సైట్‌లో ఆగస్టు ఒకటవ తేదీ నుంచి 16వ తేదీలోపు అప్రెంటిస్ షిప్ కోసం వారి పేర్లను రిజిస్టర్ చేసుకోవాలన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని డీజిల్ మెకానిక్, మోటార్ మెకానిక్, ఎలక్ట్రిషియన్, వెల్డర్, డ్రాఫ్ట్ మెన్ సివిల్‌కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న, విజయనగరం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, జిల్లాల ఐటీ అభ్యర్థులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో స్వయంగా ఉదయం పది గం.లకు ఆర్.టి.సి. జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీ, వి.టి.అగ్రహారం, విజయనగరం నందు హాజరుకావాలన్నారు. ఒరిజినల్ సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ టైంలో ఒక సెట్ జెరాక్స్ కాపీలను కూడా తీసుకురావాలన్నారు. రిజిస్ట్రేషన్ ఫారం, ఎస్ఎస్‌సి మార్క్స్ లిస్టు, ఐటిఐ మార్క్స్ లిస్టు, కుల దృవీకరణ పత్రం మండల కార్యాలయము నుండి పొందిన నివాస దృవీకరణ పత్రము ఎన్.సి.సి/స్పోర్ట్స్, ఆధార్ కార్డు, వికలాంగుల, బయోడేటా పొందుపరచాలన్నారు. సర్టిఫికేట్స్ వెరిఫికేషన్ సమయం లో రూ.118/- ప్రోసెస్సింగ్ ఫీ చెల్లించి తగు రశీదు పొంది దరఖాస్తుతో జతపరచి జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీ కార్యాలయం, విజయనగరంలో అందజేయవలెనన్నారు.ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 08922-294906కి ఈ కార్యాలయం పని చేయువేళలలో ఫోన్ చేయాలన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం నియోజకవర్గంలో అభివృద్ధి, సమస్యలు పరిష్కారం చేసేందుకు పార్వతీపురం మన్యం కలెక్టర్ శ్యాంప్రసాద్ సహకరించాలని ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి కోరారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ ఏ.శ్యామ్‌ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా దీర్ఘకాలిక సమస్యలు, ఇతర పెండింగ్ పనులు ఆయన దృష్టికి తీసుకుని వెళ్ళారు. సమస్యలు పరిష్కరించాలని సహకరించాలని ఆమె కోరారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యవహారాల కార్యదర్శి దత్తి లక్ష్మణరావు, జియ్యమ్మవలస ఎంపీపీ బొంగు సురేష్, మాజీ ఎఎంసి చైర్మన్ డొంకాడ రామకృష్ణ, కొమరాడ మండల కన్వీనర్ శేఖర్‌పాత్రుడు, ట్రైబల్ రైట్స్ ఫోరం లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-సీతానగరం : సీతానగరం మండలం ఆర్. వెంకంపేట రైల్వే గేటు సమీపంలో పట్టాలు దాటుతున్న పి. పోలిశెట్టి (60)ని గుర్తు తెలియని రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే పోలీసులు అందించిన వివరాల ప్రకారం ఆర్. వెంకంపేటకు చెందిన పోలిశెట్టి పదేళ్ల కిందట విశాఖపట్నం వెళ్లి కుల వృత్తి చేసుకుంటూ జీవిస్తున్నాడు. స్వగ్రామంలో కుటుంబ సభ్యుల శుభకార్యానికి పది రోజుల కిందట వచ్చాడు. బుధవారం చినభోగిలిలోని బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తున్నప్పుడు రైలు పట్టాలు దాటుతుండగా పార్వతీపురం నుంచి బొబ్బిలి వైపు వస్తున్న గుర్తు తెలియని రైలు ఢీకొంది. రైల్వే కీమ్యాన్ అందించిన సమాచారం మేరకు ఎస్ఐ రవివర్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. శవపంచనామా నిమిత్తం మృతదేహాన్ని బొబ్బిలి ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపర్చినట్లు ఎస్ఎస్ఐ తెలిపారు.

మన్యంలో ఆదివాసీలకు హస్తకళలపై వర్క్‌షాప్

విశాలాంధ్ర-సీతంపేట : పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట గ్రామంలో న్యూ హోప్ ఫౌండేషన్ సహకారంతో లేపాక్షి హ్యాండీక్రాఫ్ట్స్ (ఆంధ్రప్రదేశ్ హస్తకళ అభివృద్ధి సంస్థ) ఆధ్వర్యంలో ఆదివాసీలకు డిజైన్ డెవలప్మెంట్ వర్క్ షాప్, సవర ఆదివాసి పెయింటింగ్ శిక్షణా కార్యక్రమం లేపాక్షి ప్రిన్సిపాల్ సెక్రటరీ సునీత, ఎండి బాలసుబ్రమన్యం, అధికారుల ప్రోత్సాహం, అనుమతితో విశాఖపట్నం లేపాక్షి కార్యనిర్వాహణాధికారి ఆసపు కార్తీక్ ఆధ్వర్యంలో ప్రారంభించబడింది. ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో 20 మంది ఆర్టిజన్స్‌కు రెండు నెలలు శిక్షణ ఇచ్చుట కొరకు నిపుణుల డిజైనర్ బృందం పర్యవేక్షణలో ఇది కొనసాగుతుందని తెలియజేశారు. దీని ద్వారా అంతరించిపోతున్న ఆదివాసి ట్రైబుల్ ఆర్ట్ జీవనం పొంది అనేక మందికి ఉపాధి కలిగించే విధంగా ఉండాలని ఆశిస్తున్నట్లుగా తెలియజేశారు. ఈకార్యక్రమంలో డిజైనర్స్ ధర్మ తేజస్వి, ఆశిష్, శ్రీవాత్సవ్, కిషోర్, కన్వీనర్ అనిల్ కుమార్, ఆర్ట్ టీచర్ గౌరీష్ పాల్గొన్నారు.

మీ ఉపాధ్యాయ జీవితం ఆదర్శప్రాయం : ఎమ్మెల్యే బోనెల



విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మండలం పెదబొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి బుధవారం పదవీ విరమణ పొందిన ఎస్ఎస్ఆర్ లక్ష్మిని పార్వతీపురం శాసనసభ్యులు బొనేల విజయచంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు గౌరీ ఘనంగా సన్మానించారు. 40 సంవత్సరాలకు పైగా మీరు విద్యార్థులతో మమేకమై ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి చేరడంలో మీ కృషి అమోఘం అని శాసనసభ్యులు విజయచంద్ర అన్నారు. మాజీ శాసన మండలి సభ్యులు గాదె శ్రీనివాసులు నాయుడు, ఉప విద్యాశాఖ అధికారి బి, రాజకుమార్, లక్ష్మి సేవలను కొనియాడారు. సర్పంచ్ సవరపు తౌడమ్మ, ఎంపిటిసి మండల సూర్యకుమారి, ఎస్ఎంసి చైర్మన్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు సూర్యనారాయణ, శశిధర్, మహేష్ కుమార్, ఈశ్వరరావు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే జయకృష్ణ

విశాలాంధ్ర-సీతంపేట : పాలకొండ నియోజవర్గంలో మారుమూల గ్రామాలకు సాగునీటి సాగునీరు అందించాలని నియోజవర్గం పరిధిలో సమస్యలు పరిష్కరించుటకు సహకరించాలని కోరారు. జంగిల్ క్లియరెన్స్ చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘంట సంతోష్, గండి రామ నాయుడు, రామినాయుడు, పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, కె. అప్పలనాయుడు, జాడ శ్రీధర్ వెలగవాడ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

30

ఆత్మలకు పింఛన్లిస్తాం.... ఇదీ సచివాలయ సిబ్బంది తీరు

- మరణించిన తరువాత కూడా పింఛను డ్రా చేసిన పంచాయతీ సిబ్బంది
- మరణం ధృవీకరణ పత్రాలు ఇచ్చిన వారే... పింఛను పంపిణీ
- సుమారు 12లక్షలు అక్రమాలు
- అత్యధిక గ్రామాల్లో ఇలాంటి నిర్లక్ష్యం గుర్తింపు

విశాలాంధ్ర-కురుపాం : ఆత్మలకు ఫించన్లు పంపిణీ చేసి సరికొత్త రికార్డు సృష్టించారు మండలం లోని నీలకంఠ కాపురం పంచాయతీ సచివాలయం సిబ్బంది. గత పదిరోజులుగా మండలంలోని 23 పంచాయితీలలో చేపట్టిన ఫించన్లు పంపిణీ పై సామాజిక తనిఖీ లో పలు పంచాయతీ పరిధిలోని పింఛను పంపిణీలో అక్రమాలు గుర్తించి తనిఖీ బృందం బుధవారం నిర్వహించిన ప్రజా వేదిక లో బహిర్గతం చేసింది. నీలకంఠాయ ఉంగరం పంచాయతీ తో పాటు పాలు పంచాయతీల్లో ఈ తరహా అవినీతి జరిగిందని తెలిపారు. నీలకంఠాపురం పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో 39మంది చనిపోయిన వారికి డిబిటి ద్వారా 6లక్షల93వేలరూపాయలు మరణించిన తరువాత కూడా వారి ఖాతాల్లో జమ చేశారు, ఇద్దరు ఉద్యోగులు కుటుంబ సభ్యులకు 36వేలు, అలాగే మృతి చెందిన తర్వాత 16మంది పింఛను దారులు కు 4లక్షల 52వేలు నేరు గా డ్రా చేశారని గుర్తించటం జరిగిందని సామాజిక తనిఖీ ఎస్ ఆర్పీ దాసు తెలిపారు. వీటిపై సమగ్రమైన నివేదిక డిఆర్డిఏ పి.డి కి పంపనున్నామని తెలిపారు.

ముగిసిన ఉపాధి హామీ సామాజిక తనిఖీ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు, రికార్డు నిర్వహణలో నిర్లక్ష్యం, ఇతర అక్రమాలు గుర్తిస్తే శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవని డ్వామా పీడీ రామచంద్రరావు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సామాజిక తనిఖీ ప్రజా వేదికలో ఆయన పాల్గొన్నారు. మండలంలోని 23 పంచాయితీలలో 1:04:2023 నుంచి 31:03:2024 వరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు పై 17సామాజిక తనిఖీ బుధవారం ప్రజా వేదికతో ముగిసింది. మండల ఉపాధి హామీ పథకం ద్వారా 2862 పనులు కు వేతనదారులు కు 16కోట్ల 96లక్షల 43వేల 325, మెటీరియల్ 7కోట్ల 34లక్షల7వేల 852 రూపాయలు ఖర్చు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ద్వారా చేపట్టిన 20పనులకు, వేతనదారులు కు 1528/-, మెటీరియల్ 8కోట్ల77లక్షల 4వేల 814, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ ద్వారా చేపట్టిన 23అభివృద్ధి పనులకు వేతనదారులు కు 779, మెటీరియల్ 18కోట్ల 30లక్షల 76వేల 740 రూపాయలు ఖర్చుపై సామాజిక తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా ఎవెన్యూ ప్లాంటేషన్ లో నాటిన మొక్కలు లేవని,

క్షేత్ర సహాయకులు రికార్డు నిర్వహణ సక్రమంగా లేదని, పనులు కు వేసే మస్తరు లో వ్యత్యాసం, ఒకరికి బదులు ఒకరు పనికి హాజరు, పనికి హాజరైన వారు కంటే అధికంగా పేరు నమోదు మొదలైన అంశాలను గుర్తించారు.ఇతర అక్రమాలు పై సమగ్రమైన నివేదిక డ్వామా పీడీ కు సమర్పించ నున్నట్లు తెలిపారు. కురుపాం మేజర్ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులు పై సమగ్రమైన దర్యాప్తు చేపట్టాలని తెలుగు దేశం పార్టీ నాయకులు కోలా రంజిత్ కుమార్,జివిరమణమూర్తి , కెవి కొండయ్య డ్వామా పీడీ రామచంద్రరావు ను కోరారు.సమగ్రధర్యాప్తు నిర్వహించి నివేదిక ఇవ్వాలని ఎంపీడీవో ఎస్ అప్పారావు ను ఆదేశించారు.ఎంపీపీ శెట్టి పద్మావతి, జడ్పీటీసీ సుజాత, సుజాత, సామాజిక తనిఖీ ఎస్ ఆర్పీ లు దాసు, మాధవరావు, ఎపిఓ పి.బావాజీ, ఈసీ మూర్తి,ఉపాధి హామీ, పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సత్ప్రవర్తనతోనే ఉద్యోగికి గుర్తింపు లభిస్తుంది

కమీషనర్ శ్రీనివాస్, మున్సిపల్ ఛైర్మన్ బోను గౌరీశ్వరి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ప్రతి ఉద్యోగికి సత్ప్రవర్తనతోనే ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాస్, మున్సిపల్ ఛైర్మన్ బోను గౌరీశ్వరి అన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో బిల్ కలెక్టర్, సచివాలయ అడ్మిన్‌గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ పదవీ విరమణ చేసిన గొట్టిముక్కల సత్యనారాయణ రాజును వారు దుశ్శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి వారి ఉద్యోగ సమయంలో సమయం వృధా చేయకుండా బాధ్యతగా వారి విధులను నిర్వహించిన నాడే ఉన్నతాధికారుల వద్ద ప్రత్యేక గుర్తింపు లభిస్తుందన్నారు.సత్యనారాయణ రాజు వారి విధి నిర్వహణలో ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా వారి ఉద్యోగ బాధ్యతను నిర్వర్తించటం ఆనందదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఈ. కిరణ్‌కుమార్, ఆర్వో రూబెన్, ఏఈలు ఆనందరావు సన్యాసిరావు,టిపిఓ కనకారావు, శానిటరీ ఇన్స్పెక్టర్ మురళి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు నారాయణరావు వినయ్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ అశోక్ కుమార్, పట్టణ ప్రణాళిక, పారిశుద్ధ్య, పరిపాలన, రెవెన్యూ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా కమిటీ ఎన్నికలు నిర్వహించండి

సిపిఎం మండల కార్యదర్శి గాలికొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు

విశాలాంధ్ర-జీకే వీధి : మండలంలో ఉన్న అన్ని స్కూల్లో విద్య కమిటీ ఎన్నికలు బాధ్యతగా నిర్వహించే విధంగా ఉండేలా ఎన్నికలు జరపాలని సిపిఎం మండల కార్యదర్శి గాలికొండ ఎంపిటిసి అంపురంగి బుజ్జి బాబు అధికారులకు కోరారు. ఈసందర్భంగా ఎంపిటిసి మాట్లాడుతూ స్కూల్లో విద్య కమిటీ ఎన్నికలు జరపాలంటే కనీసం తల్లిదండ్రులు 1/3 శాతం హాజరు అవ్వాలని. ఆ తరువాత ఎన్నికల యొక్క ప్రాముఖ్యత తెలియజేసి ఎన్నికలు జరపవలసిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. కానీ ఏజెన్సీలో విద్య కమిటీ ఎన్నికలు మొక్కుబడిగా విద్య కమిటీ చైర్మన్ ఎన్నికలు జరుగుతుందనీ. దీనివలన స్కూల్లో జరుగుతున్న విధులు, నిధులు, స్కూల్లో ఉన్న సమస్యలు ప్రక్కదారి పడుతున్నాయన్నారు. ఈ దఫా విద్య కమిటీ ఎన్నికలు జరిపినప్పుడు బాధ్యత రహితంగా జరిపి తల్లిదండ్రులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులకు ఆహ్వానించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

వైటిసిలో సీఆర్టీ టీచర్ల బోధనా సామర్థ్యం మెరుగుకు చర్యలు

పీవో టి.రాహుల్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-సీతంపేట : ఐటిడిఏ పరిధిలో ఉన్న ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న సీఆర్టీ టీచర్ల బోధనా సామర్థ్యం మెరుగుకు చర్యలు తీసుకొంటామని ఐటిడిఏ పీవో టి.రాహుల్ కుమార్‌రెడ్డి అన్నారు. దీనిలో భాగంగా బుధవారం సీఆర్టీ ఉపాధ్యాయులకు వైటీసీలో సామర్థ్య పరీక్ష నిర్వహించారు. పీవో మాట్లాడుతూ ఈ సామర్థ్య పరీక్ష ద్వారా సీఆర్టీ ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యం తెలుస్తోందని, ఈ పరీక్షలో తక్కువ మార్కులు వచ్చినవారికి మెరుగైన శిక్షణ ఇప్పించి వారి బోధనా సామర్థ్యం మెరుగుకు చర్యలు తీసుకొంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ అన్నదొర, డిప్యూటీ డీఈవో నారాయుడు, ఏఎంవో కోటిబాబు, సీఎంవో చిరంజీవులు ఇతర పిఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ దినోత్సవ ఏర్పాట్లు పూర్తి చేయాలి : ఐటీడీఏ పీఓ సేదు మాధవన్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : ఈ నెల 9వ తేదీన నిర్వహించనున్న ఆదివాసీ దినోత్సవ ఏర్పాట్లను పూర్తిచేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఎస్.సేధుమాధవన్ తెలిపారు. ఐటీడీఏ కార్యాలయంలో ఆదివాసి దినోత్సవ ఏర్పాట్లపై అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూఆదివాసీ దినోత్సవంను ఆగష్టు 9న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వేదికగా ఆదివాసీ దినోత్సవంను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు అద్దంపట్టే విధంగా వేడుకలు ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక కళాకృతులు, నృత్యాలు, వంటకాలు, పంటలు ప్రదర్శన ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. వివిధ శాఖలు ప్రదర్శన శాలలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. తాగు నీరు, పారిశుధ్యం నిర్వహణను సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆయన ఆదేశించారు. వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి అవసరమగు మందులు సిద్ధం చేయాలని ఆయన అన్నారు. నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఆదివాసీ దినోత్సవం నిర్వహణకు ఏర్పాటుచేసిన కమిటీలు వారికి అప్పగించిన పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

పాడి గేదెలకు బాణాలు దెబ్బలు

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం రేకపల్లి పంచాయతీలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన మోడెం భద్రంకు సంబంధించిన మూడు పాడి గేదెలకు గుర్తు తెలియని వ్యక్తులు బాణాలు వేశారని పశు వులకు గాయాలయ్యాయని పాడి గేదెలకు బాణాలు వేస్తే పాడి రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని, పశువుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మండల యాదవ సంఘం అధ్యక్షుడు మోడం నరేష్ యాదవ్ అన్నారు. బుధవారం సమాచారం తెలిసిందే తడవుగా వెంటనే పశు వైద్య అధికారి వారిని సంప్రదించగా వారి సిబ్బంది తో ఘటన స్థలానికి చేరుకొని గాయాలపాలైన పాడి పశువులకు వైద్యం అందించారు. అనంతరం రైతు మోడెం నరేష్ మాట్లాడుతూ రైతు పాడి పశువులను తన ఇంట్లో మనిషిలా చూస్తామని అలాంటి పాడి పశువులు పట్ల ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. వెంటనే స్పందించి వచ్చిన వెటర్నరీ ఆసుపత్రి సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు, కట్టిబొయిన వినోద్ కుమార్ , మోడెం రాజేష్, కె సత్యనారాయణ ఎడ్ల కన్నయ్య వెటర్నరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడే సామాజిక పెన్షన్ల పంపిణీ

- వాలంటీర్ వ్యవస్థను మించి శత శాతం పెన్షన్లు అందిస్తున్న ప్రభుత్వం తెదేపా
- తెదేపా మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు

విశాలాంధ్ర-చింతపల్లి : వాలంటీర్ వ్యవస్థను మించి ఒకటి రెండు రోజులలోనే శత శాతం పెన్షన్లు పంపిణీ చేసే ప్రభుత్వం తెదేపా అని గత నెలలో పెన్షన్లు పంపిణీ చేసి నిరూపించిన ప్రభుత్వం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అని తెదేపా మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు అన్నారు. ఎన్డీఏ కూటమి పార్టీలకు చెందిన నాయకులతో కలిసి బుధవారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసుకొని పెన్షన్లు పంపిణీ చేసేదని, వాలంటీర్ వ్యవస్థ లేకపోతే పెన్షన్ల పంపిణీ సాధ్యం కాదని చేసిన ప్రచారాన్ని తిప్పి కొట్టి ఆ వ్యవస్థ లేకుండానే తెదేపా ప్రభుత్వంలో ఒకటి రెండు రోజుల్లోనే శత శాతం పెన్షన్లు పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దన్నారు. చింతపల్లి మండలం రేపు జరగబోయే ఒకటో తారీకు పెన్షన్స్‌లో భాగంగా నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు కూటమి నాయకులు, కార్యకర్తలు సచివాలయం సిబ్బందితో కలిసి గత నెలలో జరిగినటువంటి పెన్షన్లు యధావిధిగా సక్రమంగా ఒక రోజులో పూర్తి చేయాలని తెదేపా మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంటు బిసి సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద్ ఎస్ కే కాసిం వల్లి, అర్జున్, సోమేశ్, జనసేన మండల ఉపాధ్యక్షుడు కిముడు కృష్ణమూర్తి, ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఇవ్వంపల్లిలో రెవెన్యూ గ్రామసభ

విశాలాంధ్ర-మారేడుమిల్లి : మారేడుమిల్లి మండలం వేటుకూరు పంచాయతీ ఇవ్వంపల్లి గ్రామంలో బుధవారం మండల రెవెన్యూ అధికారులు గ్రామసభ నిర్వహించారు. సభనందు రెవెన్యూ అంశములైన కుల ధ్రువీకరణ పత్రము, ఆదాయ ధ్రువీకరణ పత్రము, జనన/మరణ ధ్రువీకరణ పత్రములు, భూముల మ్యూటేషన్, రేషన్ కార్డులు పొందు విధానం గురించి గ్రామ సభ నిర్వహించడమైనది. సభలో ఒక వ్యక్తి తనకు భూమి ఎక్కువ కలిగి ఉందని రేషన్ కార్డ్ రాకపోవడంతో డిప్యూటీ తాసిల్దార్ కి దరఖాస్తు చేయడమైనది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ బాలాజీ, విఆర్ఓ గోపాలకృష్ణ, మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారి, అగ్రికల్చర్ అధికారి, సర్పంచ్ ఈతపల్లి మల్లేశ్వరి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

గిరిజన రైతులను ఆదుకోండి

విశాలాంధ్ర-మారేడుమిల్లి : ఇటీవల కాలంలో కురిసిన వర్షాలకు మారేడుమిల్లి మండలంలో ఉక్కులూరు, చట్లవాడ లో గిరిజన రైతులు సిహెచ్. రత్నారెడ్డి, పి.దేవిరెడ్డి పి.లింగారెడ్డి మొక్కజొన్నలు, రాగులు, కందులు, సామలు వంటి చిరుధాన్యాల కొండపోడు నీట మునిగి పంట నష్టం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి గిరిజన రైతు కుటుంబాలకు ఆదుకొని పంట నష్టం ఇవ్వాలని చట్లవాడ సర్పంచ్ ప్రేమలత తెలిపారు.

సబ్సిడీ ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు

విశాలాంధ్ర-కురుపాం : మండలంలోని ఉన్న 17 రైతు సేవా కేంద్రాల్లో ఎరువులు అందుబాటులో ఉంచినట్లు ఏవో నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన పత్రిక విలేకరులతో మాట్లాడుతూ యూరియా 250 టన్నులు, డీఏపి 126 టన్నులతోపాటు ఇతర ఎరువులు, ఎంవోప్ ఉన్నాయని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎరువులు, పురుగు మందులను దుకాణాల్లో అధిక ధరలకు విక్రయిస్తే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సేంద్రియ ఎరువుల తయారీపై అవగాహన తప్పనిసరి

కెవికె ప్రోగ్రాం అధికారి డాక్టర్ ధృవ

విశాలాంధ్ర-కురుపాం : వానపాము ఎరువుల తయారీ, ఇతర అంశాలపై వ్యవసాయ కళాశాల విద్యార్థులకు ఇస్తున్న మూడు రోజుల నైపుణ్య ఆధారిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కేవీకే సమన్వయకర్త సన్యాసి ధ్రువ అన్నారు. బుధవారం రస్తాకుంటుబాయి కేవీకేలో విద్యార్థులకు వానపాము ఎరువు తయారీ, వాటి రకాలపై శిక్షణ ఇచ్చారు. విచక్షణా రహితంగా రసాయన ఎరువు వాడితే భూసమతుల్యత దెబ్బతిని ఉత్పాదకత తగ్గిపోతుందన్నారు. అనంతరం వానపాము ఎరువు వల్ల కలిగే ప్రయోజనాలను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డా. శ్రీనివాసరాజు, అమృతవీణా, స్రవంతి, అను, ఉమాజ్యోతి, అనంతవిహారి పాల్గొన్నారు.

కృపా గాస్పెల్ చర్చ్ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-ఎటపాక : కృపా గాస్పెల్ చర్చ్ ఆధ్వర్యంలో ఎటపాక మండలం గన్నవరం, ఎర్ర గట్టు గ్రామాల వరద బాధితులకు ఫాస్టర్ సింగయ్య, జలకం భీమయ్య చేతుల మీదుగా నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు వరద భదితులని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి మానవతా దృక్పదం అడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోడి ధర్మరాజు, ముర్రం దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

కళాశాల విద్యార్థులు కంప్యూటర్ సర్టిఫికెట్ కోర్సును సద్వినియోగం చేసుకోండి

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం.విజయభారతి

విశాలాంధ్ర-చింతపల్లి : కంప్యూటర్ సర్టిఫికెట్ కోర్సును కళాశాలలో విద్యనభ్యసిస్తున్న ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం విజయభారతి అన్నారు. ఆకళాశాల కంప్యూటర్ సైన్స్ అధ్యాపకురాలు కే.లీలాపావని ఆధ్వర్యంలో బుధవారం కళాశాలలో నూతన కంప్యూటర్ లను కళాశాల అధ్యాపకులతో కలసి ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం విజయభారతి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం కంప్యూటర్ సర్టిఫికెట్ కోర్స్ ప్రతి విద్యార్థికి ఎంతో అవసరం అన్నారు. చింతపల్లి లో ఇటువంటి కోర్సును అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. మన్య ప్రాంత విద్యార్థులకు ఇది మంచి అవకాశం అన్నారు. ఇటువంటి కోర్సును కళాశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్రీనివాస పాత్రుడు,. డాక్టర్ వి.రమణ. కే.సంతోషి, డాక్టర్ డి కేజియా, ఐ.రవీంద్రనాయక్. జి.జగదీష్ బాబు, ఇతర అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

రేషన్‌కార్డ్ లేని కొత్త కుటుంబాలకు వరద నష్టపరిహారాన్ని ఇవ్వాలి

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : శబరి గోదావరి వరదల వలన పోలవరం ముంపు గ్రామాలో చాలా కుటుంబాలు వరద బారినపడి నానాఅవస్థలు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం తక్షణ సహాయం క్రింద 3000, రూపాయలను పంపిణీ చేయాలని, రేషన్ కార్డు లేని కొత్త కుటుంబాల వారికి ఈ విషయంలో అందరికీ న్యాయం జరిగేలా చూడాలని బుధవారం ఎంపిపి కారం లక్ష్మి సిపిఎం మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం అధికారులు గ్రామాలలో వరద బాధిత కుటుంబాలకు మూడువేల రూపాయలు పంపిణీకి శ్రీకారం చుట్టారని అయితే రేషన్ కార్డుల ప్రాతిపదికన ఇస్తున్నారని ఇటీవల కొత్తగా పెళ్లయి కుటుంబాలుగా ఉన్నటువంటి వారికి ఈ వరదల కారణంగా ఇబ్బందులు ఎదుర్కున్నారని రేషన్ కార్డులు లేని వరద బాదిత కుటుంబాలను గుర్తించి వారికి ప్రభుత్వం తక్షణ సహాయం 3000 రూపాయలను పంపిణీ చేయాలని అన్నారు. వారికి తదనంతరం ఇస్తామని చెప్పటం సబబు కాదని , వెంటనే వీరితోపాటు 3000 ఆర్థిక సహాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో చిన్నమట్టపల్లి ఎంపీటీసీ పూనెం ప్రదీప్ కుమార్ ,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోయం చినబాబు ,నాయకులు పంకు సత్తిబాబు, వడ్లాది రమేష్ ,గుండెపూడి లక్ష్మణరావు, తోడంరాజు, ఆత్మకూరి కాంతారావు, తుర్రంబాబూరావు, కారం సత్తిబాబు, కారం సుందరయ్య ఆసు లక్ష్మయ్య, సుబ్బారావుకుక్కునూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉదయం 6 గం.ల నుండి పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-వై.రామవరం: మండలంలో ఆగష్టు నెల పింఛన్ల పంపిణీ గురువారం ఉదయం 6 గం.ల నుండి ప్రారంభించాలని ఎంపీడీవో కె.బాపన్న దొర సిబ్బందికి సూచించారు. మొదటిరోజే 90 శాతం పంపిణీ పూర్తి కావాలని అన్నారు ఇంటివద్ద కే వచ్చి పింఛన్లు ఇస్తారని లబ్ధిదారులు అందుబాటులో ఉండాలన్నారు. రెండోరోజుకు మొత్తం పూర్తి చేయాలని. ,చెల్లించని పింఛన్లకు కారణాలు తెలియజేస్తూ రెండు రోజుల్లో సెర్ఫు కు చెల్లించాలన్నారు. మండలం లో 3337 మందికి రూ. 1,35,25,500 రూపాయలు పింఛన్ సొమ్ములు విడుదలైనట్లు ఎంపీడీవో తెలిపారు.

ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి

ఉపాధ్యాయునిగా విద్యార్థులకు కృష్ణ అందించిన సేవలు ప్రశంసనీయం

ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయునిగా ఉద్యోగ విరమణ చేసిన చప్పగెడ్డ కృష్ణ

విశాలాంధ్ర-చింతపల్లి : ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనేది తప్పనిసరని, ప్రతి ఉద్యోగికి తాను చేసిన ఉద్యోగంలో సంతృప్తిని పొందే సమయమిదని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల-2 ప్రధానోపాధ్యాయుడు పి పండన్న అన్నారు. ఆ పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ ప్రధాన ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించిన చప్పగెడ్డ కృష్ణ బుధవారం ఉద్యోగ విరమణ చేశారు. 38 ఏళ్ల పాటు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ఆయనను, ఉద్యోగ విరమణ పురస్కరించుకుని ఆయన సతీమణి సహా ఉపాధ్యాయులు పుష్పగుచ్చాలు అందించి దుస్సాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 38 ఏళ్లపాటు ఉపాధ్యాయ వృత్తిలో ఉండి, వివిధ పాఠశాలలలో పనిచేసి అనేకమంది గిరిజన విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారి ఉన్నతికి ఎంతో కృషిచేసిన సప్పగడ్డ కృష్ణ సేవలను ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘాల నాయకులు పలాసి కృష్ణారావు, ఉగ్రంగి వెంకటగిరి, కిల్లు గంగన్న పడాల్, ప్రసాద్, జి మోహన్, డి.శశి కుమార్, బి గంగరాజు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

గెడ్డల్లో గల్లంతైన మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-హుకుంపేట: పాములాయి సమీప గెడ్డల్లో గల్లంతైన యువకుడి మృతదేహం ఓరిసాలోని పాములపుట్టు గ్రామం వద్ద బుధవారం ఉదయం కనిపించింది. దీనిని సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పాములాయి గెడ్డ దాటుతూ గల్లంతైయ్యాడని కిల్లో సోంనాథ్(18) కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆదివారం నుంచి పోలీసులు ఎన్డీఆర్ఎఫ్ బృందం సభ్యులు గెడ్డల్లో గాలింపు చర్యలు చేపట్టారు. మృతదేహం గెడ్డ ప్రవహానికి కొట్టుకొని దాదాపుగా 10 కిలోమీటర్ల దూరంలో ఒరిసాలో పాములపుట్టు గ్రామ సమీపంలో బుధవారం ఒడ్డుకు వచ్చింది. దీనిని గుర్తించి పాములాయి గ్రామస్థుకలు సమాచారం రావటంతో మృతునీ కుటుంబ సభ్యులు, పోలీసులు అక్కడకు చేరుకోని మృతదేహాన్ని గుర్తించి పోస్టుమట్టం నిమిత్తం పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించి బంధువులకు మృతదేహం అప్పజెప్పారు.

సీతానగరం తహశీల్దార్‌గా అప్పలరాజు

విశాలాంధ్ర- సీతానగరం : స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం తహశీల్దారుగా పి. అప్పలరాజు బుధవారంనాడు బాధ్యతలు చేపట్టారు. ఆయన బలిజిపేట మండలం నుండి ఇక్కడకు బదిలీపై విచ్చేశారు. ఇక్కడ తహశీల్దారుగా పనిచేసిన శ్రీనివాసరావు విశాఖ బదిలీ అయిన సంగతి తెలిసిందే. ఆయనకు డిప్యూటీ తహశీల్దార్ ఉమామహేశ్వరరావు, ఆర్ ఐ శ్రీనివాసరావు ,గ్రామరెవెన్యూ అధికారులు, మండల రెవెన్యూ కార్యాలయ సిబ్బంది తదితరులుకలిసి శుభాకాంక్షలు తెలిపారు. జాయిన్ అయిన తర్వాత తహశీల్దార్ అప్పలరాజు ఎమ్మెల్యే విజయ్ చంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు.

రైతులకు చేరుతున్న ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ సిల్వర్ మొక్కలు పంపిణీ

విశాలాంధ్ర-జీకే వీధి : మండలంలోని దామనపల్లి పంచాయతీ సర్పంచ్ కె రామకృష్ణ ఆధ్వర్యంలో దామనపల్లి రైతులకు ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ ద్వారా మంజురైన సిల్వర్ ఓక్ మొక్కలను170 ఎకరాలకు సంబంధించిన రైతులను పంపిణీ చేశారు.సర్పంచ్ మాట్లాడుతూ సిల్వర్ మొక్కల వల్ల రైతులకు ఎంతో ఉపయోగకరమని మొక్క ఎదుగుదల లో అంతర్ పంటగా కాఫీ మిరియాలు వేసుకొని భవిష్యత్తులో అధిక లాభాలు పొందడానికి సువర్ణ అవకాశమన్నారు.రైతులు మొక్కలును భద్రంగా నాటుకోవాలనీ, ఎన్ఆర్ఈజీఎస్ నుంచి వచ్చే డబ్బులను త్వరగా రైతులకు అందే విధంగా అధికారులు చర్యలుచేపట్టాలన్నారు.రైతులకు రావాల్సిన అవకాడో,టేకు మొక్కలు కూడా రైతులకు త్వరగా పంపిణీ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీఆర్పీలు కుందరి వివేకానంద దొర, సత్తిబాబు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

మహిళ అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం. అల్లూరి సీతారామ రాజు జిల్లా దుంబ్రిగూడ మండలం అరమ గ్రామానికి చెందిన బంగురు దేవి బలుగూడ బలుగూడ గ్రామంలో గల శెట్టి రాజ్ కుమార్‌కి ప్రేమ వివాహం చేసుకొని సుమారు 8 సంవత్సరాలు అవుతుంది. వీరిద్దరికీ ఒక బాబు ఐదు నెలల పాప ఇద్దరు పిల్లలు ఉన్నారు. బుధవారం భార్యాభర్తలు ఇద్దరు తగాదాలు జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు.

ఇక నుండి ప్రతినెలా ఉద్యోగుల సమస్యల పరిష్కార వేదిక : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : ఈ నెల నుండి ప్రతి నెలా మూడవ శుక్రవారం ఉద్యోగుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ప్రకటించారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని శాఖల ప్రధాన అధికారులకు సర్క్యులర్ జారీ చేస్తూ వారి వారి కింది సిబ్బందికి సమాచారం చేరవేయాలని ఆదేశించారు. ఈ గ్రీవెన్స్ నెలలో మూడవ శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు కలక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహిస్తామని, ఈ అవకాశాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇది వరకు ప్రకటించినట్లు నాల్గవ శుక్రవారం బదులుగా మూడవ శుక్రవారం కు మార్పు చేసినందున అధికారులు, సిబ్బంది గమనించి ఈ వారం ఉద్యోగుల సమస్యల పరిష్కార వేదిక లేదని గుర్తించవలసినదిగా కలెక్టర్ సూచించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-హుకుంపేట : స్థానిక పంచాయతీ దాలిగుమ్మడి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఫీల్డ్ అసిస్టెంట్ హుకుం పేట పంచాయతీ ఎంపీటీసీ భర్త కొమ్మ సింహాచలం కుటుంబానికి బుధవారం అరుకు ఎంపీ గుమ్మ తనూజారాణి ఆదేశాల మేరకు స్థానిక మండల పార్టీ నాయకులు సింహాచలం కుటుంబానికి ఓదార్చి స్థానిక నాయకుల చేతులమీదుగా 10,000 ఆర్థిక సహాయం అందించరు అలాగే వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు ఒంటుబు సామ్యూల్ కూడా 5000 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు సమిడ పూర్ణిమ, గుమ్మ శ్యామ్ సుందర్, కాతారి సురేష్, ముంచంగిపుట్టు పార్టీ ప్రెసిడెంట్ పద్మరావ్, స్థానిక సీనియర్ నాయకులు నైని సత్తిబాబు, అనిల్, పాల్గొన్నారు.

గంజాయి సాగు చేసే రైతులు, వినియోగదారులపై కఠిన చర్యలు : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : గంజాయి సాగు చేసే రైతులు వినియోగ దారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ హెచ్చరించారు. గంజూయి సాగు వలన సమాజం పై చెడు ప్రభావం పడుతోందన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలీస్, వ్యవసాయ శాఖ, అటవీ శాఖ, ఉద్యానవన శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, ద్వమా, డి. ఆర్. డి. ఏ అధికారులతో గంజూయి నిర్మూలన, ప్రత్యామ్నాయ పంటలపై బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం ఏడుగురు మంత్రులతో కమిటీ ఏర్పాటు చేసిందన్నారు. శాఖాధికారులు మండల స్థాయిలోను, గ్రామ స్థాయిలోను ఇంటర్ డిపార్టుమెంట్ కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. గంజాయి సాగును నిర్మూలించి గిరిజన రైతులకు ప్రత్యామ్నాయ పంటలు అందించడానికి కార్యచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. గంజాయి అంటే అందరికి అల్లూరి సీతారామ రాజు జిల్లా గుర్తుకు వస్తోందన్నారు. గంజాయిను సమూలంగా నిర్మూలించి జిల్లాకు మంచి పేరు తీసుకుని రావలసిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రతీ మొదటి శుక్రవారం గ్రామస్థాయిలోను, రెండవ శుక్రవారం మండల స్థాయిలోను మూడవ శుక్రవారం జిల్లా స్థాయిలోను గంజాయి నిర్మూలనా చర్యలపై సమావేశాలు నిర్వహిస్తామన్నారు. గంజాయి సాగు చేసే భూములను గుర్తించిన నివారణ చర్యలు, రైతులకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. గంజాయి సాగును విడిచిపెట్టిన గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. గిరిజన రైతులకు ఉద్యాన వన పంటలను అందిస్తామన్నారు. గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. మండలాల వారీగా గంజాయి నిర్మూలన, ప్రత్యామ్నాయ పంటలపై పక్కాగా కార్యచరణ అమలు చేయాలని అన్నారు. డి. ఐ. జి గోపీనాథ్ జెట్టి మాట్లాడుతూ 2010, 11, 12 సంవత్సరాలలో చింతపల్లి ఎ ఎసిపిగా విధులు నిర్వహించానని అప్పటిలో పెద్దగా గంజాయి సమస్య రాలేదన్నారు. ఇప్పుడు పెద్ద సమస్యగా మారి ,పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు, ఆర్టిసి కాంప్లెక్సులు, బహిరంగా ప్రదేశాలలో గంజాయిని వినియోగిస్తున్నారని అన్నారు. జూన్, జూలై, ఆగస్టు నెలలో విత్తనాలు నాటుతారని ఆయా ప్రాంతాలను గుర్తించి ఆదిలోనే అంతం చేయాలని సూచించారు. గంజాయి సాగు చేస్తే జరిగే నష్టాలను రైతులకు, యువతకు అవగాహన కల్పించి ఇతర పంటల వైపు మళ్లించాలని చెప్పారు. గత ఏడాది పది వేల ఎకరాల్లో గంజాయిని ధ్వంసం చేయడం జరిగిందన్నారు. వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది, కూంబింగ్ పోలీసులు గంజాయి పంటలను గుర్తించాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి గంజాయిని నిర్మూలించాలని చెప్పారు. ఉద్యాన వన పంటలు,

స్ట్రాబెర్రీ, అవకాడో వంటిపంటలను రైతులకు అందించాలని చెప్పారు. గత ఏడాది 3 లక్షల కేజీలు గంజాయిని దహనం వేసామని, త్వరలో మరో లక్ష కేజీల గంజాయిని దహనం చేస్తామన్నారు. గంజాయి సాగును అధికారులు చూసి చూడనట్లు వదిలి పెడితే సమాజానికి నష్టం వాటిల్లు తుందన్నారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ మాట్లాడుతూ గ్రామ, మండల స్థాయి కమిటీలలో పోలీసుల భాగ స్వామ్యం ఉండాలన్నారు. మండలాన్ని యూనిట్గా తీసుకుని ఒక్కొక్క మండలంలో ఒక్కొక్క ప్రత్యామ్నాయ పంటలను పరిచయం చేయాలని చెప్పారు. గిరిజన యువత ఉపాధి అవకాశాలను వదిలి పెట్టి తిరిగి గ్రామాలకు చేరుకుంటున్నారని అటువంటి యువతను గుర్తించి స్వయం ఉపాధి పథకాలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ధీరజ్, డి ఆర్ ఓ బి. పద్మావతి, డి. ఎఫ్ ఓ వినోద్ కుమార్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి. ఎస్.నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండలరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వారోత్సవాల పేరుతో గ్రామాల అభివృద్ధిని అడ్డుకుంటే తరిమికొడతాం

చింతపల్లి వారపు సంతలో గళమెత్తిన గిరిజన యువత

విశాలాంధ్ర-చింతపల్లి : వారోత్సవాల పేరుతో మావోయిస్టులు గిరిజన గ్రామాల అభివృద్ధిని అడ్డుకుంటే గిరిజన ప్రాంతం నుంచి తరిమికొడతామని చింతపల్లి వారపు సంతలో గిరిజన యువకులు, వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు మావోయిస్టులు తలపెట్టిన మావోయిస్టు వారోత్సవాలకు వ్యతిరేకంగా గళమెత్తారు. బుధవారం వారపు సంతలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం నుంచి సంత బయలు, పాత బస్టాండ్, రంగా సెంటర్ మీదుగా హనుమాన్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన యువకులు మాట్లాడుతూ మన్య ప్రాంతం ఇప్పుడిప్పుడే అభివృద్ధికి అడుగులు వేస్తుందని, ఇటువంటి తరుణంలో మావోయిస్టులు వారోత్సవాల పేరుతో గిరిజనులను భయభ్రాంతులకు గురిచేసి మన్య ప్రాంత అభివృద్ధిని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. గిరి గ్రామాలకు మావోయిస్టులు రావద్దని, మావోయిస్టుల స్నేహంతో అనేకమంది జైలు పాలయ్యారని, ఆ కుటుంబాలు వీధిన పడ్డ సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. అనేకమంది గిరిజనులను పోలీస్ సమాచారం చెప్పాలన్న నెపంతో హత్యలు చేయడమే కాకుండా గిరిజన ప్రాంతంలో గిరిజనులకు ఉపయోగపడే సెల్ టవర్ల ధ్వంసం, గిరిజన ప్రాంతానికి రహదారులు నిర్మిస్తున్న జెసిబిలను దగ్ధం చేసి అభివృద్ధికి అటంకం కలిగిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గిరిజన యువకులు, వివిధ కళాశాలలు, పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం జిల్లా నేర సమీక్షా సమావేశం జిల్లా ఎస్పీ నిర్వహణ

విశాలాంధ్ర-పార్వతీపురం : పార్వతీపురం మన్యం జిల్లా పోలీస్ అధికారులతో పోలీసునేర సమీక్షా సమావేశంను జిల్లాఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి బుధవారం నిర్వహించారు ముందుగా పొగాకు నియంత్రణ చట్టాల ఫేంబోర్డులు ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో పెండింగ్‌లో ఉన్న గ్రేవ్ మరియు నాన్ గ్రేవ్ కేసులు, మర్డర్, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, 174 సి ఆర్ పి సి కేసులు, మిస్సింగ్, చీటింగ్ కేసులు, సైబర్ నేరాలు ఇతర కేసులను సమీక్షించారు. పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసుల వివరాలు, ప్రస్తుత కేసుల స్థితిగతులు, నమోదైన కేసుల్లో నేరస్థుల అరెస్టు, కేసు దర్యాప్తు తీరుతెన్నులపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరా తీసి కేసుల ఫైల్స్, రికార్డ్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. కేసుల ఛేదింపునకు, పరిష్కారానికి, నేరనియంత్రణ కు దోహదం చేసే పలు సూచనలు, మెళకువలను అధికారులకు దిశా నిర్దేశంచేశారు. ఏదైనా ఒక ఫిర్యాదు నమోదైతే సంబంధిత సమగ్ర సమాచారాన్ని సేకరించి ఆ సమస్యను సత్వరమే పరిష్కరించేలాగా స్టేషన్ హౌస్ అధికారులు కార్యాచరణను అమలు చేయాలన్నారు. విలేజ్ హిస్టరీ షీట్స్ ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదుచేయాలని, అలాగే ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని పాటిస్తూ పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారు లతో స్నేహపూర్వకంగా మెలిగి వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలన్నారు. మహిళలు/ చిన్నారుల సంబంధిత ఫిర్యాదులపై తక్షణమే స్పదించాలని, పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించేలా సేవలు అందించాలని సూచించారు. బేసిక్ పోలీసింగ్ ,ప్రొఫిసినల్ పోలీసింగ్ గురించి విసదీకరించారు.

ముఖ్యంగా ప్రాదాన్యత కేసుల గురించి అడిగి తెలుసుకొని వాటిలో శిక్షలు పడేలా చేసి భాదితులకి న్యాయం జరిగేల చేయాలని సూచించారు కేసులు నమోదు చేసిన తర్వాత కోర్టులో నిందితులకు జైలు శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకున్నప్పుడే బాధితులకు సరైన న్యాయం చేసినట్లు అవుతుందని పోలీస్ అధికారులకు సూచించారు. ఎఫ్ఎస్ఎల్, ఆర్ఎఫ్ఎస్ఎల్, వూండ్ సర్టిఫికెట్లు త్వరితగతిన పొంది పెండింగ్ కేసులను దర్యాప్తు పూర్తిచేసి సంబంధిత కోర్టులలో ఛార్జ్ షీట్లును సమర్పించాలన్నారు. త్వరితగతిన సిసి/ఎస్సి నంబర్స్ పొందాలని ఆదేశాలు జారీ చేసారు. అనంతరం ఈనేర సమీక్షలో పొగాకు నియంత్రణ చట్టాల గురించి డిపిఎం డా.వినోద్ అవగాహనా ఏర్పరిచి చట్టం ఫేంబోర్డులు జిల్లా ఎస్పీ చేతులమీదుగా ఆవిష్కరించారు.అలాగే లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించే అవకాశం ఉన్న అన్ని కేసులను వచ్చే నెలలో జరగబోయే లోక్ అదాలత్ నందు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈనేర సమీక్ష సమావేశంలో అదనపు ఎస్పీ డా.ఓ.దిలీప్ కిరణ్, పార్వతీపురం సబ్ డివిజన్ ఏఎస్పీ సునీల్ షరోన్, పాలకొండ సబ్ డివిజన్ డిఎస్పీ జివి.కృష్ణారావు, ఎస్బి సిఐ సిఎచ్.లక్ష్మణరావు, డి.సి.ఆర్.బి. సిఐ బి.ఎం.డి.ప్రసాద్ రావు, ఏఆర్ ఆర్ఐ శ్రీరాములు, శ్రీనివాసరావు జిల్లాలోని సిఐలు, ఎస్ఐలు, సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, డిపిఎం డా.వినోద్, డిసిఎం భవాని, కృష్ణలు పాల్గొన్నారు.

పదవీ విరమణ చేసిన సిబ్బందికి అండగా ఉంటా: ఎస్పీ రెడ్డీ

ఇదిలాఉండగా పదవీ విరమణ పొందిన ఏఆర్ఎస్ఐ జె.సీతారాం దంపతులను జిల్లా ఎస్పీ, ఇతర పోలీస్ అధికారులు ఘనంగా

సన్మానించారు. సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించడం అభినందనీయమన్నారు. పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బందికి వారి కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి అన్నారు.పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం పాటు విధులు నిర్వర్తించి, ఎన్నో సమస్యలను ఎదురొడ్డి, కష్ట నష్టాలు కోర్చి ఆరోగ్యంగా, ఆనందంగా పదవీ విరమణ చెందటం అదృష్టమన్నారు. పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించడం అంటే ఏసమయంలో ఎక్కడ విధులు నిర్వర్తించాలో కూడా తెలియని స్థితిలో ఉన్నప్పటికీ, కుటుంబంలో కొన్ని ముఖ్యమైన వేడుకలకు హాజరు కానప్పటికీ, కుటుంబ సభ్యులకు సరైన సమయం కేటాయించలేని పరిస్థితిలో ఉన్నప్పటికీ నిబద్ధతగా 35 సంవత్సరాల పైబడి విశిష్ట సేవలు అందించారని తెలిపారు. ఇంత సుదీర్ఘకాలం ఆరోగ్యంగా, ఆనందంగా, ఎలాంటి రిమార్కు లేకుండా విధులు నిర్వర్తించడం సర్వసాధారణమైన విషయం కాదు. ఇంతటి సేవలందించిన మీయొక్క సేవలను జిల్లా పోలీస్ శాఖ ఎల్లవేళలా గుర్తుంచుకుంటుందని, పదవి విరమణ అనంతరం మిగిలిన జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ, ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి కేటాయిస్తూ, ఆనందంగా గడపాలని కోరుకుంటున్నానని ఎస్పీ తెలిపారు పాల్గొన్నారు.

అదనపు వైద్యులు అందుబాటులో ఉన్నారు

- రేఖపల్లి వైద్య అధికారి అనిల్‌కుమార్
- మూడు 104 వాహనాలు అదనంగా అందుబాటులో వున్నాయి
- ప్రతి సచివాలయంలో హెల్త్ క్యాంపులు - రేకపల్లిలో మూడు చోట్ల హెల్త్ క్యాంపు

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : రంపచోడవరం డివిజన్ నుండి రేఖపల్లి, జీడిగుప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మూడు 104 వాహనాలు ద్వారా ముగ్గురు డాక్టర్‌లు ముగ్గురు డిఇవో లు ముగ్గురు డ్రైవర్స్ వచ్చి వరద బాధిత గ్రామాలలో మెడికల్ & హెల్త్ క్యాంపులు ద్వారా ప్రజలు కు సేవలు అందిస్తున్నారని రేఖపల్లీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టరు అనిల్ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని అన్ని సచివాలయంలో హెల్త్ క్యంపులు నిర్వహిస్తున్నమని అదనంగా రంపచోడవరం నుండి వచ్చిన వైద్యులు పదిరోజులు పాటు అందుబాటులో ఉంటారని అన్నారు.అన్ని గ్రామాల్లో ఒకే సారి పంతొమ్మిది క్యాంపులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. అలాగే ప్రతి వరద గ్రామలో ఈ పది రోజులు పాటు మూడు 104 వారిసేవలు అందిస్తారన్నారు. క్లోరిన్ టాబ్లెట్స్ కూడా అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ క్యాంపుల్లో బీపీలు షుగర్ టెస్టులు మలేరియా టెస్టులు చేసి మందులు ఇవ్వడం జరిగిందని అన్నారు. రోజుకు సుమారు నుండి మూడువందల వరకు పెసెంట్లను చూస్తున్నామని, అలాగే ప్రతి గ్రామలో ప్రజలకు క్లోరైన్ టాబ్లెట్స్ ఇవ్వటం జరుగుతుంది.ఈ కార్యక్రమం భద్రకాళి, హెచ్‌వి పున్నమ్మ, హెల్త్ అసిస్టెంట్స్ శ్రీనివాస్,బజారు సత్యనారాయణ రామారావు ఏ.యన్.యం లు చంద్రమ్మ ,భూబామ్మ, భీమమ్మ, శ్రీవిద్య వెంకట లక్ష్మి, అమ్మాజీ, ఏంఎల్‌హెచ్‌పి లు మంగ, సురేష్ పవన్ పోషమ్మ, అనూష, ఆశలు అనిత, మౌనిక, మంజు, అలివేలు, సుజాత, వెంకమ్మ, కుమారి, విజయ, నూతన రాధ, సంధ్య, కన్నమ్మ, సంధ్యరాని తదితరులు పాల్గొన్నారు.

గోవులను రహదారులపై వదిలేస్తే గోశాలలకు తరలిస్తాం

పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు చంద్రశేఖర్

ప్రధాన రహదారుల్లో మూగజీవాల మృత్యు ఘోష' కథనానికి స్పందన

విశాలాంధ్ర-చింతపల్లి : విశాలాంధ్ర దినపత్రికలో బుధవారం ప్రచురితమైన ప్రధాన రహదారుల్లో మూగజీవాల మృత్యు ఘోష కథనానికి విశేష స్పందన వచ్చింది. గోవులను వాటి యజమానులు ఇష్టారీతిన రహదారుల్లో వదిలిపెడితే చర్యలు తీసుకుంటామని, అటువంటి గోవులను గో శాలలకు తరలిస్తామని చింతపల్లి పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు పి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం విశాలాంధ్ర కథనానికి స్పందించిన ఆయన మండల కేంద్రంలోని గోవుల యజమానులతో తన కార్యాలయం వద్ద సమావేశం నిర్వహించారు. గోవుల సంరక్షణపై పశువుల యజమానులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోవులను ఇష్టారీతిన వదిలిపెడితే వాటి యజమానులపై చర్యలు తప్పవని, ఎవరైనా గోవులను రహదారులపై వదిలేస్తే అటువంటి గోవులను గో శాలలకు తరలిస్తామని హెచ్చరించడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తాం

వన్ టైం షెటిల్ మెంట్ పేరుతో ప్రజలకు మోసం చేసిన వైసిపి ప్రభుత్వం

తెదేపా అరకు పార్లమెంట్ అధ్యక్షులు, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

విశాలాంధ్ర-పాడేరు : పేదవాడి సొంత ఇంటి కల ఎన్డీఏ కూటమి తెదేపా ప్రభుత్వంతోనే సాధ్యమని అరకు పార్లమెంట్ తెదేపా ఇంచార్జ్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. బుధవారం పాడేరులో తన క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హౌసింగ్ ఫర్ ఆల్ అనే నినాదంతో చంద్రన్న ప్రభుత్వం ముందుకు సాగుతుందని,2014లో ప్రతీ పేదవాడికి ఇళ్లు కట్టించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రిబి చంద్రబాబు పీఎంఏవై కింద కేంద్ర వాటా రూ.1.80 లక్షలతో పాటు రాష్ట్ర వాటాగా గ్రామీణ ప్రాంతాల వారికి రూ.50 వేలు, పట్టణ ప్రాంతాల వారికి రూ.1 లక్ష సాయం అందించారు. తద్వారా 12 లక్షల మందికి లబ్ధి చేకూరిందనీ కానీ 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పేదల కలలపై నీళ్ల పోసిందన్నారు. పేదలందరికీ ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి పట్టాలు మాత్రమే ఇస్తాం ఇళ్లు మీరే కట్టుకోవాలని మాట తప్పిందన్నారు. కేంద్ర సాయం రూ.1.80 లక్షలు తప్ప పేదల ఇంటి నిర్మాణానికి గత ప్రభుత్వం ఇచ్చింది సూన్యమన్నారు.ఒక్క పట్టణ ప్రాంత లబ్దిదారులకు ఉపాధి హామీ పథకం కింద రూ.30 వేలు అందించి చేతులు దులుపేసుకున్నారు. దాంతో పాటు కేంద్ర గృహ నిర్మాణాల కోసం ఇచ్చిన రూ.5వేల కోట్లను కూడా దారి మళ్లించారు. ఇళ్ళ స్థలాలకు పట్టణాల్లో 1.5 సెంటు. గ్రామాలలో 2 సెట్లు టీడీపీ ఇవ్వగా దాన్ని జగన్ రెడ్డి సెంటుకే కుదించాడు. తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడడంతో పేదల ఆశలు మరలా చిగురించాయి. పేదవాడి ఆశల మేరకే చంద్రబాబు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు లేని వారికి గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు అందజేయనున్నట్లు తెలిపారు. సొంత స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకోలేని వారికి కూడా రాష్ట్ర ప్రభుత్వం సాయం చేయనుందన్నారు.పేద మధ్య తరగతి వారి కోసం రూ.4 లక్షలు ఇంటి నిర్మాణానికి అందజేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా 40శాతం (రూ.1.50 లక్షలు) కాగా కేంద్ర ప్రభుత్వం వాటా 60శాతం (రూ.2.50 లక్షలు) గా ఉంది. ఇళ్ల నిర్మాణంలో పేదలు ఇబ్బందులు పడకూడదనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకన్నారు. వాటితో పాటు జర్నలిస్టులకు కూడా ఎన్డీఏ ప్రభుత్వం ఇళ్లు కట్టించి ఇవ్వనుంది. గత ప్రభుత్వం హాయంలో ఇళ్ల పట్టా వచ్చి ఇళ్లు నిర్మించుకోలేని స్థితిలో ఉన్న వారికి పీఎంఏవై 2.0 పథకం వర్తించదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. అయినా వారిని ఒప్పించే దిశగా చంద్రబాబు మంతనాలు చేస్తున్నారు. వాటితో పాటు కోర్టు వివాదం కారణంగా ఇళ్లు కట్టుకోలేకపోయిన అమరావతి, ఇతర ప్రాంతాల్లోని వారికి ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకుంటున్నాం. పీఎంఏవై-1.0 కింద పెండింగ్లో ఉన్న ఇళ్లను వంద రోజుల్లో 1.25 ఇళ్లను, ఏడాదితో మొత్తంగా 8.25 లక్షల ఇళ్లను పూర్తి చేసి పేదలకు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు.గత ప్రభుత్వం పూర్తి చేయకుండా నిలిపివేసిన ఇళ్లను నిర్మాణాలను కూడా పూర్తి చేసి పేదలకు అందిస్తాం. గత ప్రభుత్వం మాదిరిగా రద్దు చేసే యోచనలో కూటమి ప్రభుత్వం లేదు. ఇది గత ప్రభుత్వం మాదిరిగా రాక్షస ప్రభుత్వం కాదు పేదల పక్షపాత ప్రభుత్వం అని అన్నారు ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకురు సర్పంచ్ వెంకట రమణ రాజు, స్టేట్ ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు, హుకుంపేట మండల ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం, దారెల సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి, శోభకోట సర్పంచ్ శశి భూషణ్ నాయుడు, పెదబయలు మండల మహిళా అధ్యక్షురాలు మహేశ్వరి, టీడీపీ నాయకులు, భీం బాబు తిరుపతిరావు మత్య రాజు, క్లస్టర్ ఇంచార్జీ మురళి ఐటీడీపీ కన్వీనర్, సాగర్, బుక్క జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

డోలి మోతల ద్వారా ఆసుపత్రికి తరలింపు

విశాలాంధ్ర-సీలేరు : మారుమూల ప్రాంత గిరిజనులు అనారోగ్యం బారిన పడితే వారిని వైద్యం కోసం ఆసుపత్రికి తరలించాలంటే వారి కుటుంబ సభ్యులు వారి ప్రాణాలను పనంగా పెట్టి ఉధృతంగా ప్రవహించే గెడ్డలో నుంచి రోగిని డోలి మోత మోస్తూ ఆసుపత్రికి తరలించారు. జీకేవీధి మండలం దారకొండ పంచాయతీ పరిధిలోని నిమ్మచెట్టు గ్రామానికి చెందిన పాంగి గోపన్న(60)కు గత వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. అయితే ఇటీవల ఈ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు నిమ్మచెట్టు వాగు ఉధృతంగా ప్రవహిస్తుండంతో రోగికి ఆసుపత్రికి తరలించలేదు. అయితే బుధవారం వాగు ఉధృతి తగ్గుముఖం పట్టడంతో గోపన్నను దారకొండ ఆసుపత్రికి నిమ్మచెట్టు గ్రామంలో ఉన్న చెక్ డ్యాం పై నుంచి వారి బంధువులు డోలి మోతతో తీసుకువచ్చారు. అయితే అప్పటికే గోపన్నపరిస్థితి విషమంగా ఉండటంతో రోగికి వైద్య సేవలను అందించి మెరుగైన వైద్య సేవల కోసం చింతపల్లి ఆసుపత్రికి తరలించారు.

దారకొండలో విషాదఛాయలు

విశాలాంధ్ర-సీలేరు : దారకొండకు చెందిన కలిదిండి చిన్నబి మృతితో దారకొండలో విషాదఛాయలు అలుముకున్నాయి. గతంలో ఈయన కాంగ్రెస్ సీనియర్ నాయకుడిగా పనిచేశారు. ఈయన చాలా మందికి కాంట్రాక్టర్ గా పరిచయం. గతంలో ఎంతోమందికి రైతులకు జీసిసి ద్వారా లోన్లు కూడా ఇప్పించారు. ఎంతో మంచి కార్యక్రమాలు చేసేవారు. భార్యా పిల్లలు ఉద్యోగరీత్యా పాయకరావుపేటలో ఉంటున్నారు. బుధవారం ఉదయం ఏడు గంటలకు మృతి చెందారు. రేపు ఉదయం 10 గంటలకు అంత్యక్రియల నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

కాలువలో పేరుకుపోయిన చెత్త తొలగింపు

విశాలాంధ్ర-జిమాడుగుల : మండల కేంద్రంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను బుధవారం స్థానిక సర్పంచ్ రాంబాబు ఆధ్వర్యంలో ఇరువైపులా ఉన్న కాలువలో పేరుకుపోయిన చెత్తను జెసిబి సహాయంతో తొలగించి మండల కేంద్రంలో ప్రజలకు డ్రైనేజీ సమస్య నుంచి ఉపశమనం కలిగించారు. డ్రైనేజీ కాలువల్లో చెత్త పేరుకుపోయి మూసుకుపోవడంతో చిన్నపాటి వర్షానికి రోడ్లపై నీరు స్తంభించడంతో ఇటు వాహనదారుల రాకపోకలకు అటు పాదచారులకు తీవ్ర ఇబ్బంది కలిగేది, అది గుర్తించిన స్థానిక సర్పంచ్ రాంబాబు సంబంధిత అధికారులు చొరవ తీసుకొని కాలువలను శుభ్రపరచడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి, దావీద్, ఏవో వీరభద్రరావు, పంచాయతీ కార్యదర్శి రవి శాస్త్రి ,చిన్నం నాయుడు, వాలంటరీలు దొర, మూర్తి, పాల్గొన్నారు.

నెల్లిపాకలో పశువుల దానా పంపిణీ

విశాలాంధ్ర-ఎటపాక: ఎటపాక మండలం నెల్లిపాక లో పశువుల దాణా పంపిణీ చేశారు. రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండలం నెల్లిపాక గ్రామంలో ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విజయ్ భాస్కర్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు , ఏలూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పశువుల రైతులకు పశువుల దానా పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎడి వెంకటేశ్వరరావు ఏం ఏ హెచ్ వో మహేశ్వర్ రెడ్డి , ఏ హెచ్ ఏ రాజు దుర్గ ప్రసాద్, ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

నేటి నుండి జిల్లావ్యాప్తంగా పాఠశాల విద్యార్థులకు నేత్ర పరీక్షలు

విద్యార్థులందరూ నేత్రపరీక్షలు చేయించుకోవాలి :జిల్లావైద్య ఆరోగ్య శాఖాధికారి డా.విజయపార్వతి

విశాలాంధ్ర-పార్వతీపురం: రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 1నుండి అక్టోబర్ 31 వరకు జరగనున్న పాఠశాల విద్యార్థుల కంటి పరీక్షలు కార్యక్రమం లో భాగంగా జిల్లాలో వున్న ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆదేశాల మేరకు జిల్లా అందత్వ నివారణ అధికారి డాక్టర్ సుకుమార్ బాబు పర్యవేక్షణలో జిల్లాలో పనిచేస్తున్న నేత్ర వ్కెద్య అధికారులు, నేత్ర వ్కెద్య సహాయకులు ద్వారా నేత్ర పరీక్షలు నిర్వహించటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు విద్యార్థులకి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని మరియు దృష్టి దోషం వున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా కళ్ళజోళ్లు పంపిణీ చేస్తామని అలాగే నేత్రాలకు సంబంధించి ఎటువంటి శస్త్ర చికిత్సలు అవసరమైతే వారికి ఉచితంగా ప్రభుత్వ, కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్సలు చేయనున్నట్లు దృష్టి దోషం వుండి కళ్లజోళ్లు వాడుతున్న విద్యార్థులకు మరల నేత్ర పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా కంటి వెలుగు సెల్ నేత్ర వ్కెద్యఅధికారి జీరు నగేష్ రెడ్డి నేత్రవ్కెద్యశిబిరంలో ఎటువంటి ఏర్పాట్లు చేసుకోవాలో వివరిస్తూ పరీక్షలు చేసిన వారి వివరాలు ఎలా పొందు పరచాలో వివరిస్తూ మెల్లకన్ను మరియు గాయాల వలన వచ్చే కేటరాక్ట్ శస్త్ర చికిత్సలు కోసం పలు సూచనలు చేశారు.

పాఠశాలల మేనేజ్మెంట్ కమిటీల ఎన్నికల షెడ్యూల్ విడుదల

విశాలాంధ్ర-పార్వతీపురం : పాఠశాలల మేనేజ్మెంట్ కమిటీల ఎన్నికలకు ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి జి. పగడాలమ్మ తెలిపారు. తల్లిదండ్రుల కమిటీల పేరును మేనేజ్ మెంట్ కమిటీలుగా మార్పు చేస్తూ ప్రస్తుత కమిటీల పదవీకాలం జులైతో ముగియనుండడంతో ఆగస్టులో ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించిందని తెలిపారు. కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యుల ఎన్నికలకు ఆగష్టు 1వ తేదీన అనగా గురువారం ఉదయం 10 గంటలకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటలకు ఓటర్ల జాబితాను నోటీసు బోర్డులో ఉంచుతారని, ఆగస్టు 5న ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు ఓటరు జాబితాపై అభ్యంతరాలు స్వీకరిస్తారని తెలిపారు. అదే రోజు సాయంత్రం 3-4 గంటల మధ్య తుది ఓటర్ల జాబితా ప్రకటిస్తారు. ఆగష్టు8వ తేదీన ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఎన్నికైన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి, మొదటి సమావేశాన్ని ఏర్పాటు జరుగుతుందని తెలిపారు.

వర్షాలకు దెబ్బతిన్న కల్వర్టు లను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-జి.మాడుగుల : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న కల్వర్టులను కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ పరిశీలించారు. బుధవారం ఐటీడీఏ ప్రాజెక్టర్ అధికారి వి. అభిషేక్ తో కలిసి కుమ్మిడి సింగి కల్వర్టును, బొన్జంగి కల్వర్టులను పరిశీలించారు. దెబ్బ తిన్న కల్వర్టుల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు తయారుచేసి సమర్పించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. మండలంలో వర్షాలకు దెబ్బతిన్న కల్వర్టులు, రోడ్ల గురించి అడిగి తెలుసుకున్నారు. వర్షాలకు కూలిపోయిన ఇళ్లను అన్యుమిరేట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఈఈ డివి ఆర్ ఎం.రాజు, తాహసిల్దార్ నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలో ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లు ఆగష్టు 1నపంపిణీకి జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందని కలెక్టర్ శ్యాంప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు ఇప్పటికే కంట్రోల్ రూం సైతం ఏర్పాటు చేసిందన్నారు జిల్లా అధికారులను మండల ప్రత్యేక అధికారులుగా నియమించామని, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. జిల్లాలో ఒకటవ తేదీ ఉదయాన్నే పింఛన్లు పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేశామని, సచివాలయ వార్డు సిబ్బంది పింఛన్లు నేరుగా అందజేయడం జరుగుతుందన్నారు.

నాణ్యత లేని భోజనాలపై ఏటిడబ్ల్యూఓ దర్యాప్తు

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం ఏపీ గురుకుల బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాలు పెట్టకపోవడంలపై మంగళవారం తల్లిదండ్రులు మండి పడ్డంతో దీనిపై ఐటీడీఏ పీఓ మాధవన్ స్పందించి దర్యాప్తు నిర్వహించమని ఏటీడబ్లుఓ కె.చంద్రబాబు ను అదేశించడంతో బుధవారం ఏటీడబ్లుఓ చంద్రబాబు, సివిల్ సప్లయ్ అధికారులు పాఠశాల పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు భోజనాలు విషయం అడిగితెలుసుకున్నారు. అలాగే వారితో మధ్యాహ్నం కలిసి భోజనం చేసారు. అలాగే ప్రిన్సిపాల్, వంట వారికి వివరాలు అడిగి తెలుసుకుని దర్యాప్తు నిర్వహించారు. భోజనాలు సక్రమంగా రుచికరంగా వండి పెట్టాలని ఆదేశించారు. నివేధిక ఐటీడీఏ పీఓకు అందజేస్తామని తెలియజేసారు.

అనారోగ్యంతో మృతి చెందిన విద్యార్థికి 10లక్షలు ఎక్స్ గ్రేసియా చెల్లించాలి

విశాలాంధ్ర - సీలేరు : అనారోగ్యంతో మృతి చెందిన విద్యార్థికి 10లక్షలు ఎక్స్ గ్రేసియా చెల్లించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.జీవన్ కృష్ణ డిమాండ్ చేశారు. జీకేవీధి మండలం గాలికొండ పంచాయతీ ఎం.బూసుకొండ గ్రామానికి చెందిన విద్యార్థి సప్పర్ల ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి చదువుఉన్న శ్యామ్యూల్ కడుపు నొప్పి, వాంతులు విరోచనాలు అనారోగ్యనికి గురైన మృతి చెందారన్నారు. ఆశ్రమ పాఠశాలలో హెల్త్ వాలంటీర్‌లు లేనందున చనిపోయారన్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకున్ని హెల్త్ వాలంటీర్ లను నియమించాలన్నారు. ఆశ్రమ పాఠశాలలో మెడికల్ క్యాప్ నిర్వహించి, మెడికల్ చెకప్‌లు చేయాలన్నారు. అదే విధంగా మృతి చెందిన శ్యామ్యూల్ కుంటుబానికి 10లక్షలు ఎక్స్ గ్రేసియా చెలించి, కుటుంబ సభ్యునికి ఉద్యోగం ఇవ్వాలని, లేకుంటే ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.జీవన్‌కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు వి.రాజు పాల్గొన్నారు.